ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.07.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ఉభయ సభల్లో ఈరోజు చర్చ జరుగుతోంది.
2. ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన మూడు నేర చట్టాలు దేశంలోనే అత్యాధునిక నేర న్యాయ వ్యవస్థకు దారి తీస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
3. కుటుంబ పింఛన్ దారుల ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు ఫించన్లు శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలో ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించారు.
4. మహిళా క్రికెట్ లో దక్షిణాఫ్రికా మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ లో భారత మహిళా జట్టు 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

EVE. PAR-MOTION OF THANKS

లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై లోక్‌సభ ఈరోజు చర్చ చేపట్టింది. చర్చలో పాల్గొన్న బీజేపీ ఎంపీ అనురాగ్ సింగ్ ఠాకూర్ గత పదేళ్లలో ప్రభుత్వం వివిధ రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 80 కోట్ల మందికి పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ప్రభుత్వం ఉచితంగా ఆహార ధాన్యాన్ని అందించిందని ఆయన అన్నారు. పేదలకు నాలుగు కోట్ల ఇళ్లు కట్టించామని, 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించామని చెప్పారు.

చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలో అవకతవకలు, అగ్నివీర్ పథకం, మణిపూర్‌లో అశాంతి, నోట్ల రద్దు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, రైతు సమస్యలు తదితర అంశాలను లేవనెత్తారు. నీట్ పరీక్ష ధనికులకు అనుకూలంగా ఉందని, పేదలను ఆదుకునేందుకు కాదని ఆరోపించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై చర్చకు ఒక రోజంతా కేటాయించాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో హిందూ సమాజంపై చేసిన వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా అభ్యంతరం వ్యక్తం చేశారు. మొత్తం హిందూ సమాజాన్ని హింస ప్రవృత్తి కలిగినదిగా పేర్కొనడం చాలా తీవ్రమైన విషయమని ప్రధానమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ తన అభ్యంతరకర వ్యాఖ్యకు క్షమాపణ చెప్పాలని హోంమంత్రి డిమాండ్ చేశారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. సభ్యులు మాట్లాడేటప్పుడు సభ పవిత్రతను కాపాడాలన్నారు.

రాజ్యసభలో, ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు, నీట్ పరీక్షలో అవకతవకలు

జరిగాయని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాలను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అనుమతించలేదు. తరువాత,  ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సభ తిరిగి చర్చను ప్రారంభించింది. చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ రాష్ట్రపతి ప్రసంగంలో దార్శనికత, దిశానిర్దేశం లేదని అన్నారు. పేదలకు, ఎస్సీలకు, మైనార్టీలకు ఒరిగేదేమీ లేదని ఆరోపించారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లోని మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాలను తరలించే నిర్ణయాన్ని ఖర్గే ప్రశ్నించారు. విమర్శల కోసం విమర్శలు చేయడం సరికాదంటూ ఖర్గే చేసిన వ్యాఖ్యలను చైర్మన్ తోసిపుచ్చారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా ఈ విషయంపై స్పందిస్తూ, అన్ని విగ్రహాలను ప్రజలు సందర్శించడానికి,  నివాళులు అర్పించే మంచి ప్రదేశంలో ఉంచామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 17 మంది మంత్రులు ఓడిపోవడంతో అధికార పార్టీకి ప్రజలు తగిన సమాధానం చెప్పారని ఖర్గే అన్నారు.  ఉభయ సభలలో తీర్మానంపై చర్చ ఇంకా కొనసాగుతోంది.

NSD

EVE AMIT-CRIMINAL LAWS

ఈరోజు నుంచి అమల్లోకి వచ్చిన మూడు నేర చట్టాలు దేశంలోనే అత్యాధునిక నేర న్యాయ వ్యవస్థకు దారి తీస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నేర న్యాయ వ్యవస్థ ఇప్పుడు పూర్తిగా 'స్వదేశీ' అయిందని, స్వాతంత్ర్యానంతరం భారతీయ తత్వంలో ఇమిడిపోయిందని ఆయన అన్నారు. మూడు నేర చట్టాల గురించి న్యూఢిల్లీలో మీడియాకు వివరించిన అమిత్ షా, కొత్త చట్టాలు సత్వర న్యాయం, బాధితుల హక్కులకు హామీ ఇస్తాయని అన్నారు. ఇంతకుముందు, పోలీసుల హక్కులకు మాత్రమే రక్షణ ఉండేదని, ఇప్పుడు బాధితులు, ఫిర్యాదుదారుల హక్కులను కూడా కాపాడతామని ఆయన అన్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా కొత్త నిబంధనలతో రాజా ద్రోహ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని, దీని స్థానంలో దేశ ద్రోహ చట్టం ప్రవేశ పెట్టిందని హోంమంత్రి తెలిపారు. కొత్త చట్టాల్లో మహిళలు, చిన్నారులపై నేరాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

NSD

JITENDRA-PENSION

కుటుంబ ఫించన్ దారుల ఫిర్యాదులను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు  ఫించన్లు శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించారు. పింఛను,  పింఛనుదారుల సంక్షేమ శాఖ తన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు నుండి జూలై 31వ తేదీ వరకు కుటుంబ పింఛనుదారుల ఫిర్యాదులను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు నెల రోజుల ప్రత్యేక ప్రచారాన్ని చేపట్టింది,  ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో మహిళలకు కుటుంబ పింఛను పథకానికి చేసిన సవరణలు సానుకూల పరిణామం అని అన్నారు.

NSD

PM-DIGITAL INDIA

డిజిటల్ ఇండియా కార్యక్రమం విజయవంతంగా తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. డిజిటల్ ఇండియా సాధికారత కలిగిన భారతదేశానికి ప్రతీక అని, ఇది జీవన సౌలభ్యం, పారదర్శకతను పెంచుతుందని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో ప్రధాన మంత్రి పేర్కొన్నారు. గత దశాబ్దంలో సాధించిన పురోగతిని కూడా ఆయన ఈ సందర్భంలో పంచుకున్నారు.

NSD

GLOBAL INDIA AI SUMMIT

ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలో ఎల్లుండి నుంచి రెండు రోజుల పాటు కృత్రిమ మేధపై 'గ్లోబల్ ఇండియాఏఐ సమ్మిట్' సదస్సును నిర్వహించనుంది. కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞాన నైతిక, సమ్మిళిత వృద్ధికి భారతదేశం  అంకితభావాన్ని నొక్కిచెప్పడం, సహకారం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీని పెంపొందించుకోవడం ఈ సదస్సు లక్ష్యం అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సదస్సుకు మన దేశం గ్లోబల్ పార్టనర్‌షిప్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (GPAI)కి అధ్యక్షత వహిస్తుంది. సురక్షితమైన, భద్రతతో కూడిన  విశ్వసనీయమైన కృత్రిమ

మేధ సాంకేతిక పరిజ్ఞానానికి GPAI  నిబద్ధతను ముందుకు తీసుకెళ్లేందుకు సభ్య దేశాలు నిపుణులకు ఆతిధ్యం ఇస్తుంది. ఈ సదస్సులో ప్రభుత్వ విధాన రూపకర్తలు అయిన ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి జితిన్ ప్రసాద్, మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తో సహా ఈ రంగంలోని అగ్రశ్రేణి అధిపతులు ప్రతిష్టాత్మక ఐటి శిక్షణా సంస్థల ఆచార్యులు పరిశోధకులు వారి వాణిని వినిపిస్తారు.

NSD

WOMEN'S CRICKET

మహిళా క్రికెట్ లో చెన్నైలోని ఎమ్.ఏ. చిదంబరం స్టేడియంలో దక్షిణాఫ్రికా మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ లో భారత మహిళా జట్టు 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్ లో షఫాలీ వర్మ డబుల్ సెంచరీ, స్మృతి మందాన సెంచరీతో అబ్బురపరిచిన భారత మహిళల జట్టు ఆరు వికెట్లు కోల్పోయి, 603 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా మొదటి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికా జట్టు కేవలం 266 పరుగులకే ఆల్ అవుట్ అవ్వడం కారణంగా ఫాలో ఆన్ ఆడవలసి వచ్చింది. సెకండ్ ఇన్నింగ్స్ లో 373 పరుగులు చేసి, కేవలం 36 పరుగుల ఆధిక్యాన్ని మాత్రమే భారత్ ముందు ఉంచింది. ఈ 37 పరుగుల లక్ష్యాన్ని భారత మహిళల జట్టు నాల్గవ రోజు మ్యాచ్ లో సునాయాసంగా చేధించింది.

NSD

CM MEET GOVERNOR

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ ను రాజ్ భవన్ లో కలుసుకున్నారు. వీరి మధ్య జరిగిన సమావేశంలో త్వరలో చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణ, రానున్న అసెంబ్లీ సమావేశాల అంశం అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులు, రాష్ట్ర పునర్ విభజన తరువాత ప్రభుత్వ ఆస్తుల పంపిణీ అంశం చర్చకు వచ్చినట్టు సమాచారం. కాగా, రేవంత్ రెడ్డి

ఇటీవల ఢిల్లీ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధి, రాహుల్ గాంధి తదితరులను కలుసుకున్నారు.

మిడ్ డే

KCR – HIGH COURT

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్ గడ్ నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో అవకతవకలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ L నరసింహారెడ్డి కమిషన్ చెల్లుబాటుపై ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, BRS పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే నేతృత్వంలోని ధర్మాసనం కొట్టి వేసింది. విద్యుత్ కొనుగోళ్ళపై వచ్చిన ఆరోపణలను కమిషన్ విచారించవచ్చని స్పష్టం చేసింది. గత ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోళ్ల అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ సంఘాన్ని గత మార్చి 14వ తేదీన ఏర్పాటు చేసింది.

మిడ్ డే

COURT-PATKAR

సామాజిక కార్యకర్త మేధా పాట్కర్ కు ఢిల్లీలోని ఒక న్యాయస్థానం ఈరోజు రెండు దశాబ్దాలుగా నడుస్తున్న పరువు నష్టం కేసులో ఐదు నెలల జైలు శిక్ష విధించింది. ఈ కేసును ప్రస్తుత ఢిల్లీ లెఫ్ట్ నెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా దాఖలు చేశారు. 2001లో సక్సేనా ఒక ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థకి అధ్యక్షునిగా వున్నప్పుడు పాట్కర్ ఆయన పరువు భంగం కలిగిస్తూ చేసిన ఒక పత్రికా ప్రకటనకు వ్యతిరేకంగా ఆయన ఈ కేసు దాఖలు చేశారు.

NSD

IMD- WEATHER

నైరుతి రుతుపవనాలు రాజస్థాన్, హర్యానా, పంజాబ్ మొత్తం చండీగఢ్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగుతున్నాయని, నైరుతి రుతుపవనాలు రానున్న రెండు

మూడు రోజుల్లో రాజస్థాన్, హర్యానా  పంజాబ్‌లోని మిగిలిన ప్రాంతాల్లోకి మరింత విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగైదు రోజులలో వాయువ్య, తూర్పు  ఈశాన్య భారతదేశంలో  రుతుపవనాలు చురుకుగా కదలనున్నాయని, గత 24 గంటల్లో మేఘాలయ, ఉత్తరాఖండ్, గుజరాత్‌లలోని వివిక్త ప్రదేశాలలో అత్యంత భారీ ఫాల్స్‌తో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిశాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

IRAN ELECTION

ఇరాన్ 14వ అధ్యక్ష ఎన్నికల తొలి రౌండ్ ఫలితాలను ఇరాన్ రాజ్యాంగ మండలి ధృవీకరించింది. దీని ప్రకారం అభ్యర్థులు ఇప్పుడు రన్-ఆఫ్ కోసం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించవచ్చు.   కౌన్సిల్ ప్రతినిధి హదీ తహన్ నజీఫ్ ఈ ప్రకటన చేశారు.  స్నాప్ ప్రెసిడెంట్ ఎన్నిక కోసం శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభమైన మొదటి రౌండ్ ఓటింగ్ మూడు సార్లు పొడిగించిన తర్వాత అర్ధరాత్రి ముగిసింది.  విజేతగా నిలవడానికి అవసరమైన మొత్తం ఓట్లలో ఏ అభ్యర్థి 50 శాతానికి మించి సాధించలేదు.

NSD

TURKIYE-GAS EXPLOSION

తుర్కియేలోని పశ్చిమ ప్రావిన్స్ ఇజ్మిర్ లో సహజ వాయువు పేలుడు కారణంగా ఐదుగురు మరణించారు. 60 మంది గాయపడ్డారు. పది మంది పరిస్థితి ఆందోళనకరంగా  వుంది. ఆ దేశ టీవీ ఛానల్ నివేదిక ప్రకారం నిన్న టోర్బాలి జిల్లాలోని ఒక భవనం గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ పేలుడు సంభవించింది. సమీపంలోని 11 భవనాలకు ఈ పేలుడు వలన నష్టం సంభవించిందని ఇజ్మిర్ గవర్నర్ సులేమాన్ ఎల్బాన్ అన్నారు.

NSD

**JITENDRA-PENSION**

Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh today launch a special campaign for effective redressal of family pensioners grievances in New Delhi. The Department of Pension and Pensioners’ Welfare as part of its 100 Days Action Plan has undertaken a month-long special campaign for effective redressal of Family Pensioners' Grievances from today till 31st July in which 46 Ministries and Departments will be participating. This Special campaign seeks a substantially reduction in the pendency of family pension grievances. Speaking on the occasion, Dr Singh said, the recent amendments to the family pension scheme for women appear to be a positive development. He said, previously, divorced daughters were ineligible to receive pension benefits. However, under the revised guidelines, they are now entitled to a family pension upon submission of a writ petition as evidence. Dr Singh said, this requirement prevents misuse of the provision.

**PM-DIGITAL INDIA**

Prime Minister Narendra Modi has lauded the successful completion of nine years of the Digital India initiative. In a social media post, Mr Modi said, Digital India symbolizes an empowered India which boosts Ease of Living and transparency. He also shared the glimpse of the strides made in the last decade. Due to Digital India campaign, over 11 Crore farmers now receive money directly in their bank accounts which is more than the populations of Canada and France combined. Over 137 Crore Aadhaar numbers have been generated, a unique ID for every Indian which is empowering millions with digital identity. Over 674 crore documents issued by DigiLocker. BharatNet has laid 6.83 lakh kilometres of optical fibre network enough to circle the Earth over 17 times. There has been ore than 535 lakh crore rupees of UPI transactions. Over 34.6 crore Ayushman Cards created and it is more than the population of the USA. Over Nine crore FASTags issued it's almost equal to the number of vehicles manufactured worldwide in 2023.

**EVE AMIT-CRIMINAL LAWS**

Union Home Minister Amit Shah has said that the three criminal laws, which came into effect from today, will lead to the most modern criminal justice system in the country. He said the criminal justice system is now completely 'Swadeshi' and embedded in Indian ethos after independence. Briefing media in New Delhi about the three criminal laws, Mr. Shah said the new laws will ensure speedy justice, and victim’s rights. He added that earlier, only the rights of the Police were protected but now, victims' and complainants' rights will also be protected. The Home Minister said, the government has abolished the sedition law with new provisions against anti-national activities. He said the priority in new laws has been given to crimes against women and children. An entire chapter with 35 sections and 13 provisions has been added. Mr Shah also informed that the heinous crime of gang rape will now attract 20-year imprisonment or life imprisonment, rape of a minor will attract death penalty. Mr Shah apprised that new laws also have a provision of recording statements of the victim at her home in the presence of women officers and her own family. The laws also include the provision of online FIR. New laws will also have the provisions against mob lynching. Mr Shah also slammed the opposition, alleging that they have been spreading lies about these laws. He said over nine hours of discussion in Lok Sabha and over six hours of discussion was held in Rajya Sabha over these laws and a significant number of opposition leaders participated in the discussion.

**IMD- WEATHER**

Southwest monsoon has further advanced into some more parts of Rajasthan, Haryana, Punjab and entire Chandigarh. Indian Meteorological Department said conditions are favourable for further advance of southwest Monsoon into remaining parts of Rajasthan, Haryana and Punjab during next two to three days. Active monsoon condition is very likely over Northwest, East and Northeast India during next four to five days. In the last 24 hours, heavy to very heavy rainfall with extremely heavy falls occurred at isolated places over Meghalaya, Uttarakhand, and Gujarat. Heavy to very heavy rainfall occurred at isolated places over Haryana, Tamil Nadu, Odisha, West Bengal and Sikkim, Tripura, and Assam. Heavy

rainfall also occurred at isolated places over Rajasthan, Uttar Pradesh, Chhattisgarh, Konkan and Goa, Maharashtra, Madhya Pradesh, Bihar, Kerala, Karnataka, and Arunachal Pradesh.

**GLOBAL INDIA AI SUMMIT**

The Ministry of Electronics and Information Technology will organise the two-day AI conference 'Global IndiaAI Summit' from the 3rd of this month in New Delhi. The Ministry said that the summit aims to foster collaboration and knowledge exchange, underscoring India's dedication to the ethical and inclusive growth of AI technologies. India will serve as the lead chair of the Global Partnership on Artificial Intelligence (GPAI) and host member countries and experts to advance GPAI's commitment to safe, secure, and trustworthy AI. The event will focus on advancing AI development in areas like Compute Capacity, Foundational Models, Datasets, Application Development, Future Skills, Startup Financing, and Safe AI. The Global IndiaAI Summit will feature leading voices and policy-makers in the technology sector including Electronics and Information Technology Minister Ashwini Vaishnaw, Minister of State Jitin Prasada and Secretary S. Krishnan. It will also feature top industry heads, and professors and researchers of prestigious IT institutes.

**IRAN ELECTION**

Iran's Constitutional Council has validated the first round's results of the country's 14th presidential election. It means candidates could now begin electoral campaigns for the run-off. The announcement was made by Hadi Tahan Nazif, spokesman for the council, an institution that oversees the process and results of elections. He said the institution confirms the results following investigation and reviews.In the first round of voting for the snap presidential race that started early on Friday and ended at midnight after being extended three times. No candidate obtained more than 50 per cent of the total votes needed to call a winner. Iran's 14th presidential election, initially set for 2025, was rescheduled following the unexpected death of former President Ebrahim Raisi in a helicopter crash on May 19.

**EVE PAR-MOTION OF THANKS**

The Lok Sabha today took up discussion on Motion of Thanks on President Droupadi Murmu's address to the joint sitting of the Lok Sabha and the Rajya Sabha. Participating in the discussion, BJP MP Anurag Singh Thakur lauded the initiatives taken by the government in different sectors in the last ten years. He said, several steps have been taken by the government under the leadership of Prime Minister Narendra Modi for the welfare of people and growth of the economy. He said, 25 crore people have been uplifted from poverty and the government has provided 80 crore people free food-grain under the PM Garib Kalyan Anna Yojana. He said, four crore homes were built for the poor and 12 crore toilets were built. On the initiatives taken for speeding up the economy, Mr. Thakur said, bank capitalisation increased multifold and NPA reduced in the last ten years. Taking a dig at the previous UPA government, he said, the economy was in the fragile five category when they were in power, now the country has become the fifth largest economy and soon it will become the third largest. He also attacked the previous UPA government for rampant scams, crony capitalism and policy paralysis. He also accused Congress of undermining the constitution during its tenure. Participating in the discussion, Leader of Opposition Rahul Gandhi raised the issues of alleged irregularities in NEET exam, Agniveer scheme, unrest in Manipur, demonetisation, rising inflation, farmer issues among others. He alleged that the NEET examination is designed to favour the rich and not to help the poor. He said, opposition wants an entire day to be dedicated to discuss the issue of irregularities in NEET exam. During his speech, Rahul Gandhi made a remark on Hindu community which were objected by Prime Minister Narendra Modi and Home Minister Amit Shah. The Prime Minister said, calling the entire Hindu community violent is a very serious matter. The Home Minister demanded an apology from Rahul Gandhi for his objectionable remark. On this, Speaker Om Birla said, members should maintain the sanctity of the House while speaking. While speaking on Agniveer scheme, Rahul Gandhi alleged that an agniveer who loses his life in line of duty, does not get the status of a martyr. Objecting to it, Defence Minister Rajnath Singh said, Rahul Gandhi is misleading the House and claimed that the government is providing financial assistance of one crore rupees

to the family of the Agniveer who sacrifices his life in the line of duty. Union Home Minister Amit Shah also objected to Rahul Gandhi’s remarks saying that authentic facts should be put before the House. He also demanded an apology from Mr. Gandhi. Leader of opposition also raised the issue of Minimum Support Price saying that farmers are not getting the right price for their produce. Objecting to it, Agriculture Minister Shivraj Singh Chouhan said, the government is providing MSP on foodgrains at the cost of production of 50 percent. Earlier, MP Bansuri Swaraj said, welfare of farmers and women empowerment are the priorities of the government. She said, over three lakh crore rupees have been disbursed to the farmers so far under the PM KISAN scheme and Minimum Support Price of foodgrains have also been increased to provide relief to the farmers. She said 81 crore poor people are being given free foodgrain under the PM Garib Kalyan Yojana to ensure their food security. The discussion is underway. Earlier, when the House met, Leader of Opposition Rahul Gandhi raised the issue of alleged irregularities in the NEET exam. He said, a message should be sent to the country, from Parliament on the NEET issue and it should be discussed in the House. Defence Minister Rajnath Singh said, Parliament proceedings are carried out based on rules and traditions. He said, any discussion should be done only after the Motion of thanks on the President's address. Later, Opposition members staged a walk out from the House over the NEET issue. In the Rajya Sabha, when the House met this morning, Chairman Jagdeep Dhankhar disallowed the adjournment notices moved by the opposition members on alleged irregularities in NEET examination. Later, the House resumed discussion on Motion of Thanks on President's Droupadi Murmu's address to the joint sitting of both the Houses. Participating in the discussion, Leader of Opposition Mallikarjun Kharge said the address of the President lacked vision and direction. He alleged that it has nothing for the poor, SC and minorities. Mr. Kharge questioned the decision to relocate the statues of Mahatma Gandhi, Dr BR Ambedkar and Chhatrapati Shivaji in Parliament House complex. The Chairman rejected Mr. Kharge's comments saying criticism for the sake of criticism is not right. Parliamentary Affairs Minister Kiren Rijiju also responded to the issue saying that all the statues have been placed at a good place where people can visit and pay their respect. Mr. Kharge said, people have given a befitting reply to the ruling party as 17 Ministers lost their election

during the Lok Sabha polls. He said, opposition will continue their fight to save the constitution and democracy for the people of the country. Mr. Kharge also raised the issues of vacancies in Railways saying over three lakh posts are vacant which should be filled. Responding to it, Railways Minister Ashwini Vaishnaw said, over five lakh people got jobs in the last ten years in the Railways which is much higher then as compared to previous UPA regime. The discussion is underway. Earlier, both the Houses congratulated the Indian Men's Cricket Team for winning the T20 World Cup.

**WOMEN'S CRICKET**

In Women's Cricket, India secured a dominant 10-wicket win over South Africa in the one-off Test match at the M.A. Chidambaram Stadium in Chennai this afternoon.

In the first innings, India displayed a stunning batting efforts, putting up a record total of 603 runs for the loss of six wickets, with Shafali Verma scoring her maiden double century and Smriti Mandhana posting a blistering century. In reply, South Africa Women started strongly but were bowled out for 266 runs with the help Sneh Rana's eight wicket haul and got imposed the follow-on.

The visitors batted well in the second innings as well with Laura Wolvaardt and Sune Luus scoring century, but Proteas were all out for 373. Despite their efforts in the both innings they could only get a lead of 36 runs. Deepti Sharma, Rajeshwari Gayakwad and Sneh Rana shared two wickets each.

In reply Displaying a dominant performance, the Women in Blue chased down a paltry second innings target of 37 runs with ease on Day 4 of the game.

India will now face South Africa in the upcoming three-match T20 International series, starting from 5th of July in Chennai.

Earlier, India registered a dominant 3-nil win in the three-match ODI series against South Africa in Bengaluru.

**COURT-PATKAR**

A Delhi court today sentenced social activist Medha Patkar to five months of imprisonment in a more than two-decade-old criminal defamation case lodged by the present Lieutenant-Governor of Delhi Vinai Kumar Saxena.

Metropolitan Magistrate Raghav Sharma of Saket Court on 25th of May convicted Ms. Patkar for the offence of criminal defamation under Section 500 of the Indian Penal Code.

In 2001, Mr. Saxena, who at the time was the President of a NGO, the National Council for Civil Liberties, filed a case against Ms. Patkar for defaming him through a press release issued by her. He had approached a local court in Gujarat's Ahmedabad, which took cognisance of the offence. The case was moved to Saket Court in 2002 on the orders of the Supreme Court. The court, while convicting Ms. Patkar, said her actions were deliberate and malicious.